# తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రిక
TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 54 శనివారం 04.04.2026 పేజీలు: 08


Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు..

హైదరాబాద్: తెలంగాణ కెరటం: రాష్ట్రంలో రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.




## సినిమాలతో వినోదమే కాదు రాజకీయాలు ప్రచారాలు చేయొచ్చు




హైదరాబాద్: తెలంగాణ కెరటం: సినిమాలతో వినోదమే కాదు రాజకీయాలు చేయొచ్చు. ఇటీవల విడుదలైన దురంధర్-2 సినిమా చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు మోడీ అనుచర గణం వెండి తెరమీద ప్రచారానికి తెరలేపింది. సినిమా సాంతం మోడీ సెల్ఫ్ డబ్బు మోగించారు. హీరోలందరికన్నా సూపర్ హీరో ఎవరంటే మోడీనే అన్నట్టు నడిచిందని, సిక్స్ ప్యాక్‌తో కండల కొండలుగా కనిపించే హీరోలంతా ఆయన ముందు దిగదుడుపేనని బీబీసీ, అల్ జజీరా వంటి ప్రముఖ మీడియా సంస్థలు చమత్కరించాయి. జస్మీత్ సింగ్ రంగీ అనే సిక్కు హీరో హమ్జాఅలీ మజారీగా పాకిస్తాన్ పాత రాజధాని కరాచీ ప్రాంతంలో సంఘ వ్యతిరేక శక్తుల స్థావరమైన ల్యారీ అనే చోటకు వెళ్లి ప్రత్యర్థులను అంతమొందించడం ఈ చిత్రంలో ఇతివృత్తం. మొదటి భాగంలో అక్షయ్ ఖన్నా ప్రధానంగా డామినేట్ చేస్తే రెండో భాగం రణవీర్ మీదుగా నడుస్తుంది. 2014 ఎన్నికల ప్రచారం, మోడీ విజయం, మళ్లీ 2017లో నోట్లరద్దు తతంగం వీటిని వాస్తవంగా జరిగినవి చూపించినట్టు వుంటుంది.ఈ చిత్రంలో మాత్రం దర్శకుడు నోట్లరద్దు గొప్ప మేలు చేసిందని చెప్పడానికి హీరోచిత కృత్యాలను ఉపయోగించుకుంటాడు. వైఫల్యాలను విజయాలుగా, విమర్శకులందరూ విద్రోహులుగా చూపించడం ఈ తరహా ప్రచార చిత్రాల ప్రధాన లక్షణం.మోడీ మాత్రమే కాదు, అజిత్ దోవల్ వంటివారు కూడా భద్రతా వ్యవహారాలు అద్భుతంగా నడిపిస్తున్న చిత్రణ ఇస్తుంది. కరాచీ చుట్టు పక్కల గ్యాంగ్‌స్టర్ల గురించి వచ్చిన కథనాలు జోడించడం ,ముంబాయితో సహా భారతదేశంలో అసాంఘిక తీవ్రవాద శక్తులతో వారి సంబంధాలు బెలూచీలు ఫక్తూన్‌లకు మధ్యన వివాదాలు, భారత దేశంలో ఉరి వంటి ఘటనలు, చూపిస్తూ మీరు చూస్తున్నది నిజమైన కథ అనే భ్రమ కల్పిస్తాడు దర్శకుడు. ఆజేయ దర్ తీసిన దురంధర్ 1- 2025 డిసెంబర్‌లోనే వచ్చింది. రెండో భాగం వెనువెంటనే విడుదల చేయాల్సినంత హడావుడేమీ లేదు. కానీ ఆ వేడీ చల్లారనివ్వకూడదు.. ఇప్పుడే వస్తే మొదటి చిత్రం ఎఫెక్ట్ దీనికి తోడవుతుంది. కనుకనే ఆఘమేఘాల మీద దురంధర్ 2 ద రివెంజ్( ప్రతీకారం) విడుదల చేశారని సినీ మేధావులు, రాజకీయ విశ్లేషకులు బహిరంగానే విమర్శలు గుప్పిస్తున్నారు .




ఈ నెలాఖరులోనే రైతు భరోసా మూడో విడత

మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో భరోసా నిధులు

**మొదటి విడతలో ₹3590 కోట్లు అందజేత**

ఏప్రిల్ రెండో వారంలో ₹2650 కోట్లు రిలీజ్‌కు సన్నాహాలు

నెలాఖరు నాటికి మరో ₹2760 కోట్లు విడుదలకు ప్లాన్

2

**మొత్తం ₹9వేల కోట్ల పంపిణీ**

**రాష్ట్రంలోని.. 70 లక్షల మంది రైతులకు లబ్ధి**

తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది రైతులు ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకానికి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చేసింది. రైతులకు ఇవ్వాల్సిన మిగతా డబ్బులను రెండు విడతల్లో ఈ నెలలోనే జమ చేయాలని ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికే మార్చిలో ఒక విడత నిధులు జమ చేశారు. ఇప్పుడు రెండో విడతను వారం పది రోజుల్లో విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. మిగతా సొమ్మును ఈ నెలాఖరుకు ఖాతాల్లో డిపాజిట్ చేయనున్నట్టు సమాచారం. గతంలో అమలైన రైతు బంధు పథకంతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న రైతు భరోసా పథకంలో ప్రభుత్వం చాలా మార్పులు చేసింది. గతంలో ఎకరాకు ఏడాదికి పదివేల రూపాయలు ఇచ్చే వారు. కానీ, ఇప్పుడు ఆ మొత్తాన్ని ₹12వేలకు పెంచారు. అంటే ప్రతి సీజన్‌కు ఆరువేల రూపాయల చొప్పున రైతులకు అందజేస్తున్నారు.

తెలంగాణ కెరటం:



# లోక్‌సభలో.. డీలిమిటేషన్!

## ఈ నెలలోనే పార్లమెంట్ ప్రత్యేక భేటీ

అన్నిపార్టీల అభిప్రాయాలు తీసుకోనున్న కేంద్రం

గంపగుత్తగా 50శాతం సీట్ల పెంపునకు సౌత్ స్టేట్స్ నో

మధ్య మార్గంలోనే పెంపుదల ఉండాలంటున్న దక్షిణాది నేతలు

ఉత్తరాదిలో 30శాతం, దక్షిణాదిలో 50శాతం సీట్లు పెంచాలని ప్రతిపాదన

ఏ ప్రతిపాదికన సీట్ల పెంచాలనే దానిపై లోక్ సభలో మేథో మధనం

3



తెలంగాణ కెరటం:

దేశంలో ప్రస్తుతం ఉన్న లోక్ సభ సీట్లను పెంచడం అన్నది కేంద్ర ప్రభుత్వం ఆలోచనగా ఉంది. అదే సమయంలో 2026 నాటికి లోక్ సభ సీట్లు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు గతంలో రాజ్యాంగ సవరణ జరిగింది. దాంతో ఈ గడువు తీరేలోగా కొత్త పార్లమెంట్ సీట్లను ప్రకటించాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉంది. అందుకే లోక్ సభ సీట్లను పెంచేందుకు కేంద్రం సంసిద్ధంగా ఉంది. దాని కోసం కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించాలని చూస్తోంది. ఇక ఈ నెలలోనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. కేవలం లోక్ సభ సీట్ల పెంపు అన్న అజెండా కోసమే ఈ సమావేశాలు జరుగుతాయని చెబుతున్నారు. దీంతో ఈ నెలలోనే లోక్ సభ సీట్ల పెంపు అన్నది ఒక కొలిక్కి తీసుకుని రావాలని కేంద్రం చూస్తోంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే లోక్ సభలో మొత్తం 543 సీట్లు ఉన్నాయి. వీటిని ఏకంగా 750 నుంచి 848 దాకా పెంచాలన్నది కేంద్రం ఆలోచనగా ఉంది. అయితే దానికి ఏ ప్రతిపదికను అనుసరిస్తారు అన్నదే కీలకంగా మారుతోంది.

## దక్షిణాసియా వస్త్ర రాజధానిగా తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ కెరటం: తెలంగాణ రాష్ట్రం కేవలం ఐటీ, ఫార్మా రంగాల్లోనే కాకుండా, ప్రపంచ వస్త్ర రంగంలోనూ అగ్రగామిగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇవాళ హైటెక్స్‌లో జరిగిన 13వ ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ 2026 ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడం మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉందని, ఇందులో అనేక అపారెల్ పార్కులు ఉన్నాయని సీఎం తెలిపారు. టెక్స్టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్టైల్స్ క్యాపిటల్గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణే మా తొలి ప్రాధాన్యం అని సీఎం అన్నారు. నాణ్యమైన పత్తి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ఇక్కడి పత్తికి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి పేరుందని పేర్కొన్నారు. లండన్, పారిస్, దుబాయ్ వంటి ఫ్యాషన్ నగరాల్లో తెలంగాణలో తయారైన దుస్తులు మెరవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు.

## ప్రయివేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై కవిత ఫైర్



హైదరాబాద్: తెలంగాణ కెరటం: తెలంగాణలో ప్రయివేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలోని 12,061 ప్రయివేటు స్కూళ్లలో ఫీజులు 25-30 శాతం పెంచి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఫీజు నియంత్రణ చట్టం గురించి మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అసెంబ్లీలో ఆ అంశాన్ని విస్మరించడం సరికాదని విమర్శించారు. ఫీజుల నియంత్రణకు వెంటనే ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి చట్టం తేవాలని ఆమె డిమాండ్ చేశారు. యాజమాన్యాలు ఫీజులు పెంచుతున్నా, టీచర్ల జీతాలు మాత్రం పెంచడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పాఠశాలల ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. విద్యా సంస్థల్లో తెలంగాణ వారికే ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యమని కవిత వ్యాఖ్యానించారు.

# సలేశ్వరానికి పోటెత్తిన భక్తులు

**జనసంద్రంతో కిటకిటలాడిన నల్లమల అడవి ప్రాంతం**
**పౌర్ణమి రోజు మరియు శుక్రవారం చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అడవి ప్రాంతంలో వెలసిన సలేశ్వరం లింగమయ్య స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. నల్లమల అడవి ప్రాంతం జనసంద్రంగా మారింది గురువారం పౌర్ణమి కావడంతో మరియు శుక్రవారం చివరి రోజు కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాకుండా మహారాష్ట్ర కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి లోతట్టు ప్రాంతంలో వెలిసిన లింగమయ్య స్వామిని దర్శించుకున్నారు. వస్తున్నాం లింగమయ్య, అంటూ వెళుతున్నాం, లింగమయ్య అంటూ భక్తులు చేస్తున్న అర్ధనాథాలు లోయలో మార్మ్ గాయి. లింగాల మండలం బరోపో గ్రామపంచాయతీ పరిధిలోని కొండకోనల్లో వేసిన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రయాణం కష్టతరమైనప్పటికీ ఆ కష్టాన్ని శివనామ స్వరంతో ఇష్టంగా భావిస్తూ వాగులు వంకలు కొండలు, కోనలు చిన్న, పెద్ద, ముదుసలి, కర్రల సహాయంతో కొండలు దాటుకుంటూ లింగమయ్య స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. ఫరహాబాద్ చౌరస్తా నుంచి రాంపూర్ చెంచు పెంట వరకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు అటవీశాఖ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. వెయ్యి అడుగుల లోతులో జాలువారే జలపాతాల మధ్యన వెలసిన సలేశ్వరం లింగమయ్య స్వామి భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు లోయలో ఉన్న ఉన్న గుండంలో స్నానం చేయడం వల్ల ఎంత పుణ్యం గా భావిస్తారు. భక్తులు భక్తుల సంఖ్యల దృష్టిలో పెట్టుకుని పోలీసులు అటవీశాఖ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా కటుకం రాజేంద్రప్రసాద్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ లో శుక్రవారం జరిగిన అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో 2026-27 సంవత్సరానికి గాను అలయనిస్టిక్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజిక సేవకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది అలై కటుకం రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎన్నికల అధికారి, ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అలై. అవినాష్ చంద్ర ఒరి జీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలాజీ శాస్త్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అలై కటుకం రాజేంద్రప్రసాద్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అలై కటుకం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ అలై బి.తిరుపతి రాజు, అంతర్జాతీయ అధ్యక్షులు బాలాజీ శాస్త్రిలకు కృతజ్ఞతలు తెలిపారు. అలయన్స్ లీడర్స్ కు, సభ్యులకు అందుబాటులో ఉంటూ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మరింత సేవ కార్యక్రమాలు నిర్వహింపజేస్తూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ సందర్భంగా అలై కటుకం రాజేంద్రప్రసాద్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా న్యాయవాదులు డి.వేణు కుమార్, అవధూత రజనీకాంత్, గోనె రాజేష్ ఖన్నా, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు కటకం సురేందర్, బండ్ల గజానందశీ, పాత రవీందర్, కటుకం జగదీష్, అడ్లగట్ల సత్యనారాయణ, చాట్ల మహేష్, పెడిమల్ల రాజు, గోనె శ్రీహరి, కైరంకొండ రాజ గంగాధర్ తదితరులు అభినందించారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ రెడ్డి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గల్ఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో బొమ్మెన హారిక ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. లబ్దిదారు కుటుంబానికి సంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలు అందించారు. అనంతరం నరేష్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పుడున్న తెరాస ప్రభుత్వం డబుల్ బెడ్రూం పేరిట ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు కాలయాపన చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు గూడు కల్పించాలనే ఆలోచనతో ప్రతి నియోజకవర్గానికి 3500 పేదల కుటుంబాలకు సొంతింటి కళను నెరవేర్చిందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్లను కల్పిస్తుందని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భారత-రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సూరు మహేష్, అవ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురకంటి రాజేశం, గ్రామశాఖ అధ్యక్షులు దువాస గంగాధర్, నాగం మల్లేశం, మ్యాకల మహేష్, బట్టు గంగారెడ్డి, భీమయ్య, గంగారాం, బక్కూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో 75వ స్నాతకోత్సవ వేడుకలు





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం తాడూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 75వ వసంతోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణతో కలిసి తెలంగాణ విద్య కమిషన్ సభ్యులు డా. చారకొండ వెంకటేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. తల్లిదండ్రులకు ఎలాంటి భారం లేకుండా మార్నింగ్ టిఫిన్ నుంచి మధ్యాహ్న భోజనం వరకు అందిస్తున్నామని వివరించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిజిటల్ విద్యను వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో ఆధునిక తరగతి గదులు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంచడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.బాలికల విద్యకు ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ పై ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నామని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేందుకు నాణ్యతా ప్రమాణాలను పెంచుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్న తల్లిదండ్రులు రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు తరాలను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యమని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ వేడుకలను విజయవంతంగానిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం చారిత్రాత్మకం**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : సీనియర్ సిటిజన్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీ తనం, పర్యవేక్షణ - 2026 చట్టం చారిత్రాత్మకం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం - 2026 బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ - జవాబుదారీ తనం బిల్లు -2026 చారిత్రాత్మకం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, సామాజిక భాధ్యతతోనే ఈ బిల్లు సాధ్యమైనదని కొనియాడారు. సీనియర్ సిటిజన్స్ కు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణం కోసం స్పెషల్ డెవలప్మెంట్ నుండి 03 లక్షల రూపాయలు నిధుల ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేశారు. సీనియర్ సిటిజన్స్ కు ఏ సమస్య వచ్చినా తమ నాయకుల దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా శ్రేయస్సు, అభివృద్ధి కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ..వయోవృద్ధుల సంరక్షణ చట్టం - 2007, అసెంబ్లీలో అమోదించిన ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ బిల్లు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ బిల్లు ఆమోదంతో వృద్ధుల ఆశీస్సులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉంటాయన్నారు. ఈ చట్టంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారుల తల్లిదండ్రులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు, కూతుర్లు, వారసులపై సత్వర న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమ అసోసియేషన్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి, ఎండి యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ రాజయ్య, మాచాపూర్ వెంకటేశ్వర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అన్నం లావణ్య అనిల్, శీలం వేణు గోపాల్, గడ్డమీది పవన్, కోరుట్ల డివిజన్ కార్యవర్గ సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు, కోరుట్ల, కథలాపూర్ మేడిపల్లి, మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు.. భరోసా!

## రెండో విడతకు సన్నాహాలు

- ఈ నెలాఖరులోనే రైతు భరోసా మూడో విడత
- మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో భరోసా నిధులు
- మొత్తం 9వేల కోట్ల రూపాయల పంపిణీ
- మొదటి విడతలో ₹3590 కోట్లు అందజేత
- ఏప్రిల్ రెండో వారంలో ₹2650 కోట్లు రిలీజ్‌కు సన్నాహాలు
- నెలాఖరు నాటికి మరో ₹2760 కోట్లు విడుదలకు ప్లాన్
- రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు లబ్ధి

**తెలంగాణ కెరటం:** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది రైతులు ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకానికి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చేసింది. రైతులకు ఇవ్వాల్సిన మిగతా డబ్బులను రెండు విడతల్లో ఈ నెలలోనే జమ చేయాలని ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికే మార్చిలో ఒక విడత నిధులు జమ చేశారు. ఇప్పుడు రెండో విడతను వారం పది రోజుల్లో విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. మిగతా సొమ్మును ఈ నెలాఖరుకు ఖాతాల్లో డిపాజిట్ చేయనున్నట్టు సమాచారం. గతంలో అమలైన రైతు బంధు పథకంతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న రైతు భరోసా పథకంలో ప్రభుత్వం చాలా మార్పులు చేసింది. గతంలో ఎకరాకు ఏడాదికి పదివేల రూపాయలు ఇచ్చే వారు. కానీ, ఇప్పుడు ఆ మొత్తాన్ని ₹12వేలకు పెంచారు. అంటే ప్రతి సీజన్ కు ఆరువేల రూపాయల చొప్పున రైతులకు అందజేస్తున్నారు.

### మూడు విడతల్లో రైతుల ఖాతాల్లోకి..


రాష్ట్రంలో ఈ సీజన్ కోసం మొత్తం ₹9వేల కోట్లను మూడు విడతల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతలో మార్చి 23నుంచి ₹3590 కోట్లను రైతుల ఖాతాల్లో వేశారు. రెండో విడతను ఏప్రిల్ రెండో వారంలో ₹2650 కోట్లను విడుదల చేయనున్నారు. ఇందులో ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇస్తారు. మూడో విడతను ఏప్రిల్ చివరి నాటికి ₹2760 కోట్లను విడుదల చేస్తారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నందున వీటిని జమ చేసే విధానంలో సరికొత్త వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోంది. భూమి ఎంత ఉన్నా సరే మొదటి ఎకరాకు సంబంధించిన ₹ఆరు వేల నిధులను ఒకేసారి విడుదల చేస్తున్నారు. దీని వల్ల రాష్ట్రంలోని 70లక్షల మంది రైతులకు ఒకేసారి లబ్ధి జరుగుతుంది.

### కొత్త రైతులకు కూడా..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సమన్వయం చేస్తూనే రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దశలవారీగా పంపిణీ ప్లాన్ అమలు చేస్తోంది. అందులో భాగంగానే కేవలం సాగు అవుతున్న వ్యవసాయం భూములకు మాత్రమే ఈ సాయం అందిస్తున్నారు. భూభారతిలో నమోదు అయిన భూములకే సాయం అందుతోంది. ఫిబ్రవరిలో కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు అందుతున్న వేల మంది రైతులకు కూడా సాయం అందజేయనుంది. అయితే వీళ్లంతా ఏప్రిల్ 25వ తేదీ లోపు ఆధార్, పాస్ బుక్, బ్యాంకు వివరాలను ఏఈవోకు అందజేసిన వారై ఉండాలి.

### స్టేటస్ ఎలా చెక్ చేయాలి?

రైతులు తమనిధుల స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఆన్‌లైన్ సౌకర్యాన్ని కల్పించింది. రైతు భరోసా అధికారిక వెబ్‌సైట్ rythubharosa.telangana.gov.in సందర్శించాలి. స్టేటస్ చెక్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ నెంబర్ లేదా రిజిస్టర్డ్ వివరాలు నమోదు చేయాలి. దీని ద్వారా ఖాతాలో నగదు జమ అయిందా లేదా అని తెలుస్తుంది.



# ప్రేమ కరుణతో సర్వం సుసాధ్యం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు రెవరెండ్ ఫాదర్ కస్పారెడ్డి



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 సూర్యాపేట జిల్లా ప్రేమ కరుణ సహనంతో సర్వం సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన ఏకైక వ్యక్తి యేసు ప్రభువు అని సూర్యాపేట ఆర్సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ కస్పారెడ్డి పేర్కొన్నారు. పరిశుద్ధ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా శుక్రవారం సూర్యాపేట లోని నిర్మల చర్చి ఆధ్వర్యంలో సిలువ దారి ఏసుక్రీస్తు చివరి రోజులను నాటక రూపంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని నిర్మల చర్చ వద్ద ప్రారంభమైన పరిశుద్ధ సిలువ మార్గం కార్యక్రమం అంబేద్కర్ బొమ్మ, శంకర్ విలాస్, గాంధీ బొమ్మ, ఆకారపు సుదర్శన్ బొమ్మ నుండి నిర్మల ఆసుపత్రిలోని కల్వరికొండ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు మరణానికి సంబంధించిన 14 గుర్తులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కస్పారెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ మానవాళిని పాపముల నుండి విముక్తులు చేసేందుకు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పాపాల నుండి విముక్తులు కావాలని సూచించారు. ఏసుప్రభువు కల్మషం లేకుండా జీవించి శారీరకంగా మరణించినా తిరిగి పునరుత్థానుడయ్యారని తెలిపారు. ప్రజలు యేసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారి పట్ల ప్రేమానురాగాలను కలిగి, క్షమాగుణం ఆప్యాయత అనురాగాలను కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలను త్యజించి ప్రభు చూపించిన సన్మార్గం మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం సాయంత్రం ఆర్.సి.యం చర్చిలో సిలువ ముద్దు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఫాదర్ లు, నిర్మల సిస్టర్స్, ఏ వి యం సిస్టర్స్, కౌన్సిల్ మెంబెర్స్ ముక్కలా మర్రెడ్డి, వల్లమల్ల బాలాస్వామి, పిండిగ అజయ్, నాగటి ఏసుదాసు, బంధ శ్యాంసన్, పట్టేటి బాలశౌరి, పాండురంగీ బాలరాజు, గోపికిరణ్, కతోలిక విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తెలంగాణలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని మామిడి రైతులు మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెగడపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, ఈదురుగాళ్లకు నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే పరిశీలించాలని డిమాండ్ చేశారు. కోటి ఆశలతో పంటలను సాగుచేసిన రైతుల పట్ల ప్రకృతి కన్నెర్ర చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అందుబాటులో లేనందున రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారంగా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఆకర్షణీయ పథకాలతో రెండు లక్షలు రుణమాఫీ, ఎకరాకు 15,000 రైతు భరోసా కౌలు రైతులకు కూడా రైతు భరోసా 500 రూపాయల బోనస్ కూడ ఇస్తామంటూ బోగస్ మాటలు చెప్పి రైతుల ఓట్లు వేయించుకొని రైతే రాజు అని వెన్నులిరుగదన్నారని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు ఇదిగో రైతు భరోసా.. అదిగో రైతు భరోసా అంటూ ప్రభుత్వం ఇంతవరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో ఎకరానికి మాత్రమే వేసి చేతులు దులుపుకుందని మిగతా నిధులు జమ చేయలేదని అన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండ ఉన్న సమయంలో అకాల వర్షాలు కురవడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులు విడుదల చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య, మండల నాయకులు కడారి జనార్దన్, కోట మల్లేష్, జక్కుల హరీష్, తడగొండ శ్రీనివాస్, పెద్ది బీరయ్య, రాజిరెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణిస్తే విశ్వ విజేతలు అవుతారు ప్రిన్సిపల్ బాలస్వామి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు శుక్రవారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల మైదానంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికలు ఈనెల 11 మరియు 12 తేదీలలో హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరగబోయే తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ కప్ అండర్-20 బాల బాలికలు, మెన్ అండ్ ఉమెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేయడానికి నిర్వహించబడ్డాయని. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి దాదాపు 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు అని, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ బాలస్వామి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని జెండా ఊపి ఎంపికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడలు విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్నేహ సంబంధాలను పెంపొందించడంతో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రీడల్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరుస్తూ అంచెలంచెలుగా ఎదిగి విశ్వ విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, వారు సాధించే ప్రశంసా పత్రాలు, మెడల్స్ వారి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా కూడా ఉంటుందని తెలియజేశారు. పోటీల్లో ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత కష్టపడి సాధన చేస్తే తమ లక్ష్యాలను సాధించి సమాజంలో మంచి గుర్తింపు పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, ఫిజికల్ డైరెక్టర్ బాలయ్య, వాలీబాల్ కోచ్ శివ, పీఈటీలు జ్యోతి, రాజేందర్, మల్లేష్, దాసరి అంజయ్య, నిరంజనమ్మ, కృష్ణవేణి, పద్మజతో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# లోక్‌సభలో.. డీలిమిటేషన్!

- ఈ నెలలోనే పార్లమెంట్ ప్రత్యేక భేటీ
- అన్నిపార్టీల అభిప్రాయాలు తీసుకోనున్న కేంద్రం
- గంపగుత్తగా 50శాతం సీట్ల పెంపునకు సౌత్ స్టేట్స్ నో
- మధ్య మార్గంలోనే పెంపుదల ఉండాలంటున్న దక్షిణాది నేతలు
- ఉత్తరాదిలో 30శాతం, దక్షిణాదిలో 50శాతం సీట్లు పెంచాలని ప్రతిపాదన
- ఏ ప్రతిపాదికన సీట్ల పెంచాలనే దానిపై లోక్ సభలో మేథో మథనం



దేశంలో ప్రస్తుతం ఉన్న లోక్ సభ సీట్లను పెంచడం అన్నది కేంద్ర ప్రభుత్వం ఆలోచనగా ఉంది. అదే సమయంలో 2026 నాటికి లోక్ సభ సీట్లు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మేరేకు గతంలో రాజ్యాంగ సవరణ జరిగింది. దాంతో ఈ గడువు తీరేలోగా కొత్త పార్లమెంట్ సీట్లను ప్రకటించాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉంది. అందుకే లోక్ సభ సీట్లను పెంచేందుకు కేంద్రం సంసిద్ధంగా ఉంది. దాని కోసం కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించాలని చూస్తోంది. ఇక ఈ నెలలోనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. కేవలం లోక్ సభ సీట్ల పెంపు అన్న అజెండా కోసమే ఈ సమావేశాలు జరుగుతాయని చెబుతున్నారు. దీంతో ఈ నెలలోనే లోక్ సభ సీట్ల పెంపు అన్నది ఒకకొలిక్కి తీసుకుని రావాలని కేంద్రం చూస్తోంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే లోక్ సభలో మొత్తం 543 సీట్లు ఉన్నాయి. వీటిని ఏకంగా 750 నుంచి 848 దాకా పెంచాలన్నది కేంద్రం ఆలోచనగా ఉంది. అయితే దానికి ఏ ప్రతిపదికను అనుసరిస్తారు అన్నదే కీలకంగా మారుతోంది.

> **యాభై శాతం పెంపుతో...**
>
> ఇక జనాభా ప్రాతిపదికన అయితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. ఎందుకంటే గడచిన యభై ఏళ్ల కాలంలో సౌత్ స్టేట్స్ అన్నీ ఎంతో నిబద్ధతతో జనాభా నియంత్రణను పాటించాయి. దాంతో ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలలో జనాభా తక్కువగా ఉంటోంది. అది అమలు అయితే చాలా ఎంపీ సీట్లకు కోత పడుతుంది. దానో కేంద్రం ప్రతిపాదించే లోక్ సభ నియోజకవర్గాల పునర్ విభజన బిల్లుకు ప్రతిపక్షాలు అన్నీ పూర్తి వ్యతిరేకంగా మారుతాయి. దాంతో బిల్లు పాస్ కావడం అనుకున్నంత సులభం కాదు, మరి యాభై శాతం అదనం సీట్లు అన్నది కనుక అందరికీ ఆమోదమేనా అంటే ఇందులో కూడా ఉత్తరాదికే ఎక్కువ లాభం అన్నది కాంగ్రెస్ ముఖ్యమంత్రి తెలంగాణాకు చెందిన నాయకుడు అయిన రేవంత్ రెడ్డి కొత్త చర్చను లేవనెత్తారు. ఆయనతో పాటు దక్షిణాది రాష్ట్రాల నేతల కూడా 50 శాతం సీట్ల పెంపునకు నో అంటున్నారు.

తెలంగాణ కెరటం:

# ఖేల్ సంసద్ మహోత్సవ ముగింపు వేడుకకు గవర్నర్ ని ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణ



తెలంగాణ కెరటం కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి:- లోక్ భవన్ లో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో భేటీ అయిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణమహబూబ్ నగర్ ఖేల్ సంసద్ మహోత్సవ్ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణ. ఏప్రిల్ 9వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే క్రీడా మహోత్సవం గురించి గవర్నర్ కి వివరించిన ఎంపీ డీకే అరుణ. 24వ తేదీన మహబూబ్ నగర్ వేదికగా జరిగే ముగింపు వేడుకకు హాజరవుతానని సానుకూలంగా స్పందించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, మహబూబ్నగర్ కార్పొరేటర్ కిరణ్ కుమార్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన కొండగట్టు..
# అంజన్న సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ..!

## రామ నామ స్మరణతో మారుమోగిన కొండగట్టు ఆలయం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. జగిత్యాల జిల్లాతో పాటు కరీంనగర్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలకు చెందిన భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములతో కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం పోటేత్తింది. జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. చలువ పందిల్లు, క్యూలైన్లు, తాగునిటీ వసతి కల్పించడంతో పాటు అవంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 900 మంది పోలీసులతో పటిష్ట బందొబస్తూ ఏర్పాటు చేశారు.. ఆలయ ప్రాంగణం అంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించబడగా, రాత్రివేళల్లో వెలుగుల కాంతులతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకుంటోంది. మాలవిరమణ కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన హనుమాన్ భక్తులు. "జై శ్రీరామ్.. జై హనుమాన్" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం దొంగలమర్రి ఆర్చ్ నుంచి కొండగట్టు గుట్టపై వరకు గూడ్స్ ఆటోల ద్వారా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయగా, బొజ్జ పోతన్న నుంచి ఆలయం వరకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించారు. మొత్తం మీద కొండగట్టు ఆలయం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడుతోంది. కొండగట్టు అంజన్న ఆలయంలో చిన్న హనుమాన్ జయంతి ఘనంగా, లక్షలాది భక్తుల రద్దీ, కోరికలు నెరవేరుతున్నాయనే నమ్మకంతో తలనీలాలు సమర్పణ, స్నానాలు, పూజలు నిర్వహిస్తున్నారు. హనుమాన్ జయంతి పర్వదినం అనగానే మన అందరికీ గుర్తుకు వచ్చేది కొండగట్టు ఆంజనేయస్వామివారి ఆలయం. మూడు లక్షల మంది భక్తజనం వస్తారనే అంచనాతో అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేశారు. హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా గురువారం ఉదయం నుంచి భక్తులు కొండగట్టు ఆలయానికి చేరుకుంటున్నారు. అయితే ముఖ్యంగా ఈ వేసవి నేపథ్యంలో ఉదయం లేక, సాయంత్రం, రాత్రి సమయాల్లో భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. అయితే హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా రాత్రి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ అంజనా రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించారు.

# తెలంగాణలో ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు ఎక్కడ,

**కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ విమర్శించే స్థాయి నీది కాదు**
**ప్రచారాల కోసం అబద్ధాలు మాట్లాడడం మానుకోండి**
**ఎం బాల నరసింహా సిపిఐ జాతీయ సమితి సభ్యులు.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్ శుక్రవారం నిర్వహించిన సిపిఐ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఏం బాల నరసింహ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ఎన్నికల ప్రచార నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొని సినిమా డైలాగులతో ఎల్ డి ఎఫ్ కు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్లు అని మాట్లాడడం మతి లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు, కేరళ సీఎం వినరాయి విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకటే అని అనడం సరైన విధానం కాదని అన్నారు, ఢిల్లీ పోయి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మా బడే బాయి అని మాట్లాడిన మాటలను కేరళ ప్రజలు మర్చిపోలేదని మేనిఫెస్టో విడుదల చేస్తూ యుడిఎఫ్ గ్యారంటీల అమలుకు నేను పూచి అని ప్రకటించడం 2026 లో పెద్ద జోక్ గా చెప్పుకోవచ్చు తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుపైన కేరళ ముఖ్యమంత్రి మంత్రులు వచ్చి పథకాలను పరిశీలించుకోవచ్చు అని సవాలు చేశారు, ఎన్నికల ఇచ్చినటువంటి హామీలను ఏమైనా కల్యాణ లక్ష్మికి తులం బంగారు ఇచ్చారా, ఎకరానికి రైతు భరోసా 15 వేల రూపాయలు ఇచ్చారా, రైతులకు రుణమాఫీ రెండు లక్షలు పూర్తయిందా, నిరుద్యోగులకు జాబు క్యాలెండర్ విడుదల చేశావా, మహిళలకు 2,5000 రూపాయలు బ్యాంకులలో వేశారా, సామాజిక పింఛన్లు 4000 రూ,చేసినవా అంబేద్కర్ అభయస్థాన్ని ఒకరి కన్నా అమలు చేసినారా, 6 గ్యారంటీలు ఏ గ్రామంలో అయినా లేదా మీ సొంత గ్రామంలో అయినా పూర్తిస్థాయిలో అమలు చేశారా అమలు చేసి ఉంటే మేము కేరళ మంత్రులు అవసరం లేదు, తెలంగాణలో ఉన్నటువంటి వామపక్ష పార్టీలు ఎక్కడికి రానికైనా సిద్ధంగా ఉన్నారు, అబద్ధాలు మాట్లాడడం మానుకోవాలి ఆయన కోరారు,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డిపై మాటలను అదుపులో ఉంచాలని చర్యలు తీసుకోవాలనీ ఈయన మాటల వలన దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి తిరువవరమైన నష్టం జరుగుతుందని ఆయన అన్నారు,ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, హెచ్ ఆనంద్ జి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేసు మల్ల శివకృష్ణ, నాగర్ కర్నూల్ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, కొత్ర శేఖర్,గొర్ల సత్యం, ఈర్ల హుస్సేన్, బాల పీరు, విజయ్, తదితరులు పాల్గొన్నారు,

# బహుజన ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య

**బిఆర్ఎస్ హయంలోనే జయంతి, వర్ధంతి వేడుకలు**
**తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : బహుజన ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య అని, బిఆర్ఎస్ హయంలోనే ఆయన జయంతి, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని విజయపురి కాలనీలోనీ దొడ్డి కొమురయ్య విగ్రహానికి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బహుజన ఆత్మగౌరవ ప్రతీక, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. బానిస సంకెళ్లను తెంచుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన వీరుడు మన దొడ్డి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ప్రారంభించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ హయంలో కేసీఆర్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు అనుగుణంగా పని చేసిందని బిఆర్ఎస్ హయంలో దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించారని అన్నారు. కులవృత్తులు కోల్పోవద్దని కెసిఆర్ గొల్ల కురుమలకు గొర్లు పంపిణీ చేసి, వారిని ఆర్థికంగా ఆదుకున్నాడని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో దొడ్డి కొమురయ్య ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఏ ఒక్క వర్గానికి సరైన నిధులు కేటాయించక దొడ్డు కొమురయ్య ఆశయాలను నీరుగార్చే విధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, కౌన్సిలర్లు చెట్టె గంగాధర్, కోరుకంటి రాము, తోట హరీష్, చల్గల్ సర్పంచ్ జున్ను రాజేందర్, నాయకులు దయాల మల్లారెడ్డి, చందా రాధా కిషన్, గంగాధర్, చిగుర్ల భగవాన్ రాజ్, మధుకర్, వంశీ బాబు, ఆరుముల్ల మానస శివకుమార్, బొల్లరపు కళ్యాణి నవీన్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య**
**ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బిఎస్ లత**




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం అని, తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99,వ జయంతి కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లతతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి అమరుడిగా నిలిచారని పేర్కొన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన మహా యోధుడని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ అధికారి సునీత, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, బీ.సీ సంఘాల ప్రతినిధులు, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వరం వెళ్లే టూరిస్ట్ లు
# తప్పకుండ లైఫ్ జాకెట్లు ధరించాలి జిల్లా
# పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సంగమేశ్వరం వెళ్లే టూరిస్టులు తప్పకుండా లైఫ్ జాకెట్లు ధరించాలని లైఫ్ జాకెట్లు లేని టూరిస్ట్ లను బోట్లలో అనుమతించవద్దని. మర బోట్ల యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ తెలిపారు. తెలంగాణ లో ఉన్న సోమశిల నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న సంగమేశ్వరం కు పర్యాటకుల రద్దీ పెరగడంతో జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మరియు గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి వెంకటస్వామి గార్లు బోట్లను సందర్శించారు. లైఫ్ జాకెట్లు లేకుండా టూరిస్ట్ లు ప్రయాణించడంతో ప్రతి ఒక్క టూరిస్ట్ లు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని లైఫ్ జాకెట్లు ధరించని టూరిస్ట్ లను బోట్ల లో ఎక్కించవద్దని వారు టూరిస్ట్ పోలీస్ లను ఆదేశించారు.బోట్ల యజమానులు లైఫ్ జాకెట్లు టూరిస్ట్ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని, బోట్ల లో స్థాయికి మించి ఎక్కువ మంది టూరిస్ట్ లను ఎక్కించవద్దు అని నిబంధనలు అతిక్రమిస్తే బోట్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూరిస్ట్ కానిస్టేబుల్ శివ శంకర్, శివ ప్రసాద్ గారు ఉన్నారు.

# సీఎం సొంత జిల్లా నుంచే యాదవుల తిరుగుబాటు ప్రారంభం

**యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి నల్లమల్ల నుంచే యాదవుల యుద్ధం ప్రారంభమైంది**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయినా 80 నాగర్ కర్నూలు జిల్లా నుంచే యాదవుల తిరుగుబాటు ప్రారంభం అయ్యింది యాదవులకు మంత్రి పదవులు ఇవ్వాలని నలములనుంచే యాదవుల యుద్ధం ప్రారంభమైందని నల్లమల్ల అడవిని గొర్రెల కాపరులకు అప్పగించాలని యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం కేంద్రంలోని టీ ఎన్ జీవో భవనంలో యాదవ జేఏసీ చైతన్య సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన. మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతం నుంచే యాదవుల యుద్ధంప్రారంభమైందన్నారు.నల్లమల్ల అడివిని గొర్రెల మేత కోసం గొర్రెల కాపరులకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రములో యాదవులపై దాడులు జరుగుతున్నాయన్నారు.రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు చోటు కల్పించాలన్నారు.అలాగే నామినేటెడ్ పదవులల్లో యాదవులకు సముచిత స్థానం కల్పించాలన్నారు.5000 కోట్ల రూపాయలతో యాదవ కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.కోకాపేట్ లో ఏర్పాటు చేస్తున్న యాదవ భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో యాదవులకు ఇస్తానన్న హామీలను అమలు చేయకుండా రెండున్నర ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యకల శివశంకర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కడారి కాశీం యాదవ్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నారమోని నరేష్ యాదవ్, స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాశన్న యాదవ్,శీలం వెంకటేష్ యాదవ్,దుడ్డు సత్తయ్య యాదవ్, నియోజకవర్గం అధ్యక్షుడు బద్దుల అజయ్ యాదవ్,ఉపాధ్యక్షుడు మహేశ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్ , నాగర్ కర్నూల్ జిల్లా మీడియా ఇంచార్జీ మంత్రాల శ్రీనివాస్ యాదవ్,పలువురు యాదవ జేఏసీ నేతలు కుమార్ యాదవ్,లాలు యాదవ్,మహేష్ యాదవ్,సుధాకర్ యాదవ్,రామ కృష్ణ యాదవ్,లడ్డు యాదవ్,సలేశ్వరం యాదవ్,మల్లయ్య యాదవ్,శ్రీకాంత్ యాదవ్,యాదవ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ సేవలాల్ సంఘం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 3 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లోని సేవా లాల్ సంఘం అధ్వర్యంలో శుక్రవారం రోజు చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి శుభపరిణామం. ఈ చలి వేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ బోదిరే నాగమణి స్వామి మరియు సేవా లాల్ సంఘ్ వ్యవస్థాపకులు బోడ అరుణ్ నాయక్, మండల అధ్యక్షులు బాదావత్ భూషణ్ నాయక్ , భూక్యా లింబాద్రి , గుగులోత్ సురేష్, బాదవత్ లింబాద్రి, భూక్య నాగార్జున్ తదితరులు పాల్గొని ప్రాభీంచారు వారు మాట్లాడుతూ. యువకులు యువకులు ఇలాంటి మంచి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని కోరుతూ యువత సన్మార్గంలో పయనించాలని సేవా లాల్ సంఘ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తేలుపుతూ. వారిని అభినందించారు.

# బొంతపల్లి కమాన్ లో శ్రీ ప్రభులింగేశ్వర ఎలక్ట్రికల్ హార్డ్వేర్ షాపు ప్రారంభోత్సవం



**గుమ్మడిదల,**తెలంగాణ కెరటం: గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు బొంతపల్లి కమాన్ ప్రాంతంలో శ్రీ ప్రభులింగేశ్వర ఎలక్ట్రికల్ అండ్ హార్డ్వేర్ షాపు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాపు యజమాని గటాటి కళ్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఆయన వ్యాపారం విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన మరియు నమ్మకమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భద్రప్ప, శివకుమార్, రవి, రమేష్ అప్ప, సత్యనారాయణ, తుపాకుల రాజు, సదానంద రెడ్డి, వినోద్ గౌడ్, కౌశిక్ గౌడ్, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఐకమత్యంతో ఉన్నప్పుడే మరింత అభివృద్ధి చెందుతాం : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ....



**కుత్బుల్లాపూర్** తెలంగాణ కెరటం: శుక్రవారం 132 - జీడిమెట్ల డివిజన్ ప్రసూన నగర్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.... కాలనీవాసులంతా ఐకమత్యంతో ఉన్నప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందని, గత 12 ఏళ్ల కాలంలో ప్రసూన నగర్ కాలనీలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు బి. సిద్ధులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి జి.రమేష్, కోదండ రామాలయం టెంపుల్ కమిటీ అధ్యక్షులు జి. రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.మారయ్య బాబు, కోశాధికారి డి. నాగార్జున, ముఖ్య సలహాదారులు కె. నాగేంద్రబాబు, సలహాదారులు రాయన సుబ్బారావు, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, జి.ఎస్.నారాయణ, నాగచంద్రా రెడ్డి, కమిటీ సభ్యులు, బ్యాంక్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగూడెంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం



**జిన్నారం**తెలంగాణ కెరటం: గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడెంలో గ్రామస్తులు బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకారంగా రూ. 50,000/- విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, ఇంద్రసేనారెడ్డి, పెంటేష్, సత్యనారాయణ, నాయకులు రాజేష్, అశోక్, రవీందర్, శ్రీనివాస్, సదానంద రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసమే 'సీకేజీ' కార్యాలయం

- రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారు
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో భూమి పూజ



**గుమ్మడిదల,**తెలంగాణ కెరటం:సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉండేలా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో సీకేజీ (జఖ+) కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ కార్యాలయానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తక్షణమే పరిష్కరించడానికే చైర్మన్ కుమార్ గౌడ్ ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషించేందుకు ఈ కార్యాలయం ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కుమార్ గౌడ్,చక్రపాణి, నాయకులు సత్యనారాయణ, హుస్సేన్, సదానంద్ రెడ్డి, ఫయాజ్ గారు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సీకేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి పాకాల రాజు ను సన్మానించినా ఏ ఎస్ రావు నాగర్ అధ్యక్షులు నాగాశేషు,నాయకులు..





**కాప్రా మండలం** తెలంగాణ కెరటం:మేడ్చల్ జిల్లా ఎస్ రావు డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ పాకాల రాజు మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ జిల్లా మాజీ ఏ ఎం సి డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓర్ల శ్రీధర్ రెడ్డి, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, బి మనోజ్ కుమార్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. పాకాల రాజు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కు,నాయకులకు అందుబాటులో ఉంటూ, పార్టీ బలోపేతం చేయడానికి నాయకులతో కలిసి పనిచేస్తానని తెలిపారు.

# బిఇంచార్జ్ సీపీ సుధీర్ బాబు ఉన్నత స్థాయి సమీక్ష ..

-- 3 వేల మంది పోలీసులతో బందోబస్తు, 450 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఎల్లప్పుడూ నిఘా...



**ఉప్పల్,** తెలంగాణ కెరటం:మేడ్చల్ జిల్లా ఉప్పల్ లో జరగబోయే రాబోయే ఐపీఎల్ 2026 మ్యాచ్‌ల నేపథ్యంలో ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేస్తున్నారు. ఈ మేరకు ఇంచార్జ్ సీపీ సుధీర్ బాబు (ఐపీఎస్) శుక్రవారం స్టేడియాన్ని సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాచ్‌ల నిర్వహణ కోసం సుమారు 3,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆక్టోపస్ , స్పెషల్ బ్రాంచ్, క్రైమ్ టీమ్స్ సంయుక్తంగా భద్రతను పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. స్టేడియం లోపల మరియు బయట కలిపి మొత్తం 450 సీసీటీవీ కెమెరాలను అమర్చి, వాటి పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని షీ టీమ్స్‌ను ప్రత్యేకంగా మోహరించనున్నట్లు పేర్కొన్నారు.



స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు కఠిన నిబంధనలు అమలు చేస్తూ, ప్రేక్షకులు నిర్ణీత సమయానికి ముందే స్టేడియానికి చేరుకోవాలని సూచించారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రేక్షకుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మెట్రో రైలు సర్వీసులను అర్ధరాత్రి వరకు నడపాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే స్టేడియంలోకి నీళ్ల సీసాలు, తినుబండారాలు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, పవర్ బ్యాంకులు, సిగరెట్లు, లైటర్లు, అగ్గిపెట్టెలు, పదునైన వస్తువులు, హెల్మెట్లు, బ్యాగులు, బ్యానర్లు వంటి నిషేధిత వస్తువులను తీసుకురాకూడ×వీ+-20260403-ఔూ0202దని స్పష్టం చేశారు. భద్రతా తనిఖీలకు ప్రతి ఒక్కరూ సహకరించి, శాంతియుత వాతావరణంలో క్రికెట్ మ్యాచ్‌లను ఆస్వాదించాలని సుధీర్ బాబు కోరారు.

## శ్రీ శ్రీ మల్లమ్మ గుడి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లలమ్మ గుడి పూజ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్,డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి వెంకట్ రెడ్డి,ఓబీసీ జిల్లా చైర్మన్ గిరి వర్ధన్ గౌడ్,జిల్లా నాయకుడు కాశన్న యాదవ్,సీనియర్ నాయకుడు శ్రీపతిరావు,మండల ఉపాధ్యక్షుడు మశన్న, మండల ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్,గ్రామ సర్పంచి కాట్రవ పద్మ,ఉప సర్పంచి నరసింహ, గ్రామ అధ్యక్షుడు మహమూద్, బుచ్చన్న, చంద్రమోహన్, రామస్వామి గౌడ్,ఉప సర్పంచులు వార్డ్ ఇతర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి పాటుపడిన అడ్వకేట్ జి. సాయి సౌరిష్ రావుకు ఘన సత్కారం



తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 03) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అడ్వకేట్ జి. సాయి సౌరిష్ రావును అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అభివృద్ధికి మరియు న్యాయవాదుల సంక్షేమానికి ఆయన అందించిన నిబద్ధతతో కూడిన సేవలను గుర్తిస్తూ ఈ 'ప్రశంసా పురస్కారాన్ని అందజేశారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని సాయి సౌరిష్ రావుకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సాయి సౌరిష్ రావు కనబరిచిన బాధ్యతాయుతమైన పనితీరును అభినందించారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే యువ న్యాయవాదులకు ఇటువంటి గుర్తింపు మరింత ఉత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొని సాయి సౌరిష్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రటరీగా బక్కని నర్సింగ్ రావ్

తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 03)జిల్లా కార్యవర్గంలో





ఎన్నికైననందున సంతోషం వ్యక్తం చేసిన బక్కని నర్సింగ్ రావ్ పార్టీ బలోపేతం ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా, అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తామని స్పష్టికరణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రెష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కీసరమండల నాయకులు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ సెక్రటరీగా బాధ్యతలు అందుకున్నందున బక్కని నర్సింగ్ రావ్ వజ్రెష్ యాదవ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించారు ఈకార్యక్రమంలో కీసరమండల అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్ , జిల్లా సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్ , ఏలూరి శ్రీనివాస్ ముదిరాజ్ ,యువనాయకులు వల్లాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): ఈనెల 11,12 తేదీలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల నేపథ్యంలో, నాగర్‌కర్నూల్ జిల్లా జిల్లాస్థాయి ఎంపికలు ఈనెల 3న నిర్వహిస్తున్నామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్ అసోసియేషన్, నాగర్కర్నూల్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు డా. ఎం. విజేందర్ యాదవ్ మరియు ప్రధాన కార్యదర్శి డా. సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయి ఎంపికలు వచ్చే నెల ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 8:00 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మరియు పాఠశాల ఆవరణలోని మైదానంలో నిర్వహించబడతాయని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, ఏప్రిల్ 11 మరియు 12 తేదీలలో హనుమకొండ జిల్లాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 11వ తెలంగాణ రాష్ట్ర అండర్-20 బాలబాలికల మరియు 20 సంవత్సరాల పైబడిన పురుషులు, మహిళల జిల్లాస్థాయి ఎంపికలు ఉంటాయి అదే విధంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిఎ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే అర్హత పొందుతారని. 20 సంవత్సరాల బాలబాలికలు 26-04-2006 నుంచి 27-04-2010మధ్యల జన్మించి ఉండాలి ఈవెంట్స్ 100,200,400,800,1500,3ఎ, 5ఎ, 10ఎ మరియు జంప్స్ మరియు త్రోస్ ఉంటాయి కాబట్టి, ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా హాజరై, మన నాగర్‌కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు పూర్తి వివరాలకు.,డా. సోలపోగుల స్వాములుప్రధాన కార్యదర్శి సెల్: 9866469054 సంప్రదించాలని కోరారు.



## చౌదరిగూడెంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం



తెలంగాణ కెరటం ఏప్రిల్ 03 గడ్డ పోతారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడెంలో గ్రామస్తులు బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకారంగా రూ.50,000/- విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, ఇంద్రసేనారెడ్డి పెంటేష్ సత్యనారాయణ నాయకులు రాజేష్ అశోక్ రవీందర్ శ్రీనివాస్ సదానంద రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహానికి పలువురు నాయకుల ఆర్థిక చేయూత



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెల సుగుణ కుమారుడు నరేష్ - విష్ణుప్రియల వివాహం శుక్రవారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగింది. వీరి వివాహానికి ఆర్థిక చేయుత అవసరం వుందని మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ అడ్వైజరీ కమిటీ మెంబర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి 05 వేలు,.మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు 05 వేలు, ఏఎంసీ డైరెక్టర్ బలగం రాజేష్ 25 కేజీలు, రాజేందర్ 25 కేజీల బియ్యం అందించి వారి వివాహానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి సహాయాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతు అశోక్, ఉర్మడ్ల హన్మాండ్లు, అంకం శ్రీనివాస్, భూమల్ల మల్లేష్, బద్ది అంజయ్య, మ్యాకల రాజు, మేదరి శ్యాం, మెట్టు ప్రకాష్, సామల్ ఆశన్న, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం వాసులకు అండగా ఉంటా:సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




తెలంగాణ కెరటం కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో పర్యటించి అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై టాస్క్-సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిస్పందించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి ఆయన స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించి,క్షేత్రస్థాయి పరిస్థితులను నేరుగా పరిశీలించారు, ఈ సందర్భంగా కాలనీలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తించారు,ఫ్లాట్ల వెనుక ఉన్న ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరడంతో,పొదల నుండి పాములు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు, దీంతో ప్రాణ భయంతో జీవించాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు వారు వాపోయారు, అలాగే భవన నిర్మాణానికి సంబంధించిన మట్టి,దుమ్ము కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు తెలియజేశారు,ఈ అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపిస్తామని సుంకిరెడ్డి హామీ ఇచ్చారు,మరోవైపు త్రాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఒక్కో వాటర్ క్యాన్‌కు రూ.30 చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోందని కాలనీవాసులు తెలిపారు,దీనిపై స్పందించిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి త్వరలోనే కాలనీలో రక్షిత మంచినీటి ఏర్పాటుకు తనవంతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు,అదేవిధంగా కాలనీలో ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకునిఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, వైద్యులతో పరీక్షలు చేయిస్తామని భరోసా ఇచ్చారు,ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం జరిగే వరకు నిరంతరం కృషి చేస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(ఏప్రిల్ 3): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కరపత్రాలను శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని గ్రామ గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని, అదేవిధంగా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో జరిగే కార్యక్రమానికి ప్రజలందరూ విధిగా పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఆ మహనీయుడి ఆశయాల వల్ల భారతదేశం యొక్క రిజర్వ్ బ్యాంక్ ఏర్పడ్డదని ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించబడ్డదని,ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలకు వెనుకబడ్డ అగ్రవర్ణాలకు, అగ్రవర్ణాలకు రిజర్వేషన్ సౌకర్యం అన్ని విధాల హక్కులను కల్పించడం జరిగిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని గుర్తు చేశారు.మహిళల హక్కుల కోసం కేంద్ర తొలి న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.ఈరోజు బడుగు బలహీన వర్గాలు విద్యా ఉద్యోగ రాజకీయ హక్కులను పొందగలుగుతున్నారని, అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు విజన్ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది ఆర్టికల్ 3 ప్రకారమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చలువ వల్లే ఈరోజు ఎందరో అత్యున్నత పదవుల్లో ఉన్నారని అన్నారు.

## అచ్చంపేట పట్టణంలోని చౌక ధరల దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో టరేషన్ షాపుఈ చౌక ధరల దుకాణాలు ఒకటే చోట కాకుండా ప్రతి కాలనీలో ఒక రేషన్ షాపు ఉంచాలన్న ఆలోచనతో ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు అందుబాటులోకి తెచ్చి.టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజలకు అందుబాటులో తేవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్. మాజీ ఎంపీపీ రామనాథం. మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల పట్టణానికి 50 కోట్ల యూఐడీఎఫ్ నిధులు 12.05 కోట్ల రాష్ట్ర నిధులు టెండర్ లలో 08 ప్యాకేజీలు గా చేసి పిలిచినా, కాంట్రాక్టర్ లు రాని వాటికి కొద్దిపాటి మార్పులు చేసి తిరిగి టెండర్ పిలవాలని, ఇది రాష్ట్ర వ్యాప్తంగా పిలవడం జరిగిందని అన్నారు. సోమవారం సీడీఎంఏ ఇంజనీర్ ఇన్ చీఫ్ అపాయింట్మెంట్ తీసుకోవడం జరిగిందని, జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు, టౌన్ ప్లానింగ్ పై పలు వినతులు చేస్తామని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ముఖ్య వీధులు ప్రధాన రోడ్డులు, డ్రైనేజీ లు పూర్తి చేయటానికి, పట్టణానికి సంబంధించిన టౌన్ ప్లానింగ్,అసెస్మెంట్, ఇంటి నెంబర్ విషయంలో ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రికి విన్నవిస్తానని తెలిపారు. యావర్ రోడ్డు జగిత్యాల ప్రజల చిరకాల కల అని, టౌన్ ప్లానింగ్ అధికారులపై వాటి పై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని, కౌన్సిల్ ఆమోదం తెలిపిన పనులపై నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వం జగిత్యాల అభివ్రుద్ధికి సానుకూలంగా ఉన్నందున జగిత్యాల అభివ్రుద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ స్పందన, టిపివో శ్రీనివాస్, ఈఈ అనీల్, లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహణ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3: బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్ బి) శ్రీ మధు మోహన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు మరియు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు."అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి శ్రీ చక్రధర్ , బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్ మరియు జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా బస్వాపూర్ చర్చి ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్న - స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3: కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని బస్వాపూర్ గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రార్ధన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,సమస్త మానవాళి పాప పరిహారం కోసంజీసస్ చేసిన మహాత్యాగానికి గుర్తుగుడ్ ఫ్రైడే.తోటి మనిషి పట్ల ప్రేమ,ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం...ఇదే యేసు జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, తాటి ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ జూలూరి సుధాకర్, పంపరి శ్రీనివాస్, సాయిబాబా, గంగుల్ రెడ్డి, నర్సిల్ల మహేష్, బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్, ఆకాష్,ఉన్నారు.

# అంజన్న భక్తులకు రోడ్డు ప్రమాదం.. కారు టైర్ పేలి, నలుగురికి స్వల్ప గాయాలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : కొండగట్టు అంజన్న దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం అయిన అంజన్న దీక్ష స్వాముల కారు ప్రమాదం జరిగి, నలుగురికి గాయాలైన సంఘటన జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపెల్లిలో చోటుచేసుకుంది. భూపాలపల్లికి చెందిన హనుమాన్ మాల ధరించిన ఐదుగురు భక్తులు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధికి వెళ్లి, కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. జగిత్యాల మండలం తక్కళ్లపల్లి సమీపంలోకి వారు ప్రయాణిస్తున్న కారు రాగానే ముందు టైరు పేలడంతో అదుపుతప్పి, వేగంగా వెళ్లి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలు కాగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా కీసరలోని బండ్లగూడలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**మారుమోగిన జై శ్రీరామ్ నినాదాలు.. కోలాహలంగా సాగిన యాత్ర**

**ప్రత్యేక రథంపై భక్తులకు దర్శనమిచ్చిన ఆంజనేయస్వామి**



తెలంగాణ కెరటం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని బండ్లగూడలో హనుమాన్ విజయోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ విజయ యాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ముందుగా ఇందిరానగర్ ఎల్లమ్మ ఆలయం వద్ద స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం, శోభాయాత్ర కోసం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై వీర హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించి విజయోత్సవ ర్యాలీని ప్రారంభించారు. భక్తుల 'జై శ్రీరామ్', 'జై హనుమాన్' నినాదాలతో బండ్లగూడ పరిసర ప్రాంతాలన్నీ మారుమోగాయి. ఈ విజయ యాత్ర ఇందిరానగర్ ఎల్లమ్మ టెంపుల్ నుండి ప్రారంభమై.. 60 గజాలు, లక్ష్మీ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ మీదుగా బండ్లగూడ మెయిన్ రోడ్డు వరకు కొనసాగింది. అక్కడి నుండి కామున్ కాంత మీదుగా ప్రసిద్ధ దాసాంజనేయ స్వామి దేవాలయం వరకు యాత్ర అత్యంత కోలాహలంగా సాగింది. దారిపొడవునా మహిళలు, వృద్ధులు స్వామివారికి నీరాజనాలు పలికారు. యాత్రలో హనుమాన్, నరసింహస్వామి, జాంబవంతుడి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డీజే సౌండ్స్, రంగురంగుల విద్యుత్ కాంతుల నడుమ యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ యాత్రలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో ఈ వేడుకలు విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సలేశ్వరం జాతర భద్రత ఏర్పాట్లను సమీక్షించిన జోగులాంబ జోన్ డి ఐ జి -ఎల్ ఎస్ చౌహాన్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 3): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో జాతర భద్రత ఏర్పాట్లను శుక్రవారం జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎన్ చౌహాన్ సమీక్షించారు. భద్రత ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ను డిఐజి ప్రశంసించారు. లోయలో జాడిపడ్డ వ్యక్తిని క్షేమంగా పైకి తీసుకువచ్చిన పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు. శుక్రవారం ఉదయం జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్ సలేశ్వరం జాతరలో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జోగులంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ మాట్లాడుతూ సలేశ్వరం జాతరలో 400 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ సంప్రదించాలని, అనవసరంగా ఎవరు కూడా డీప్ ఫారెస్ట్ లోకి వెళ్ళకూడదని సూచించారు సలేశ్వరం జాతరలో పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ విధుల పట్ల సిబ్బంది చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు.

# బేతేలు బైబిల్ వర్షిప్ సెంటర్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించిన పాస్టర్ రెవరెండ్ బి ఎన్ ఫిలిప్






(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఏప్రిల్ 3: మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ పోచారం మున్సిపాలిటీలోని బేతేలు బైబిల్ వర్షిప్ సెంటర్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు రెవరెండ్ పాస్టర్ బిఎన్ ఫిలిప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఏసుక్రీస్తు ప్రభువును ఈరోజు సిలువ లో మరణించిన దినమును గుడ్ ఫ్రైడే గా పరిగణిస్తారని సిలువ మ్రాను పైన ఏసుక్రీస్తు ప్రభువు పలికిన ఏడు మాటలను సంఘ కాపరి పాస్టర్ కిన్నెర డేవిడ్ వివరిస్తూ మానవాళి రక్షణ కోసం పాప పరిహారార్థం తన ప్రాణాలను శిలువపై అర్పించిన క్రీస్తు ప్రేమను స్మరించుకుందాం సిలువ మరణం ముగింపు కాదు అది ఒక దివ్యమైన రక్షణకు ప్రారంభం ఈ పవిత్రమైన రోజున ప్రభువు ఆశీస్సులు మీకు ఉండాలని ఏసుక్రీస్తు చూపిన ప్రేమ త్యాగం మన జీవితాలకు వెలుగుని వాళ్ళని శాంతి సంతోషంతో ఉండాలని సిలువలో పలికిన మాట సమాప్తమైనది ఏసుప్రభు చేసిన అపారమైన త్యాగానికి వందనాలు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాస్టర్ బి.ఎన్ పిలుపు సంఘ కాపరి కిన్నెర డేవిడ్ సంఘ పెద్దలు విశ్వాసులు సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొని నారు.

# కొండగట్టు హనుమాన్ జయంతి ఉత్సవాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ గురువారం రాత్రి కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అశోక్ కుమార్తో కలిసి పరిశీలించి, స్వాములకు భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, క్యూ లైన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పోలీస్ బృందం సీసీ కెమెరాలు ఫుటేజ్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆలయ ఈవో అంజనా రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ డిపిఓ మదన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



తెలంగాణ కెరటం, ఏప్రిల్ 03,మందమర్రి టౌన్ గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని బెతేస్త వాలంటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె ఆనంద్ మాట్లాడుతూ కరుణామయుడు, ప్రేమామయుడు, దయామయుడు సర్వ సృష్టికర్త అయిన దేవుడు భూమిపై మనిషిగా పుట్టి మనుషులందరి పాప విముక్తి కోసం సిలువపై మరణించిన రోజే గుడ్ ఫ్రైడే అని తెలిపారు. యుగకర్త ఏసుక్రీస్తు సర్వ మానవాళి శ్రేయస్సు కోసం శిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారంగా పాటిస్తారని, దీనిలో భాగంగానే పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. సర్వ మానవాళి రక్షణ కోసం ప్రభువైన ఏసుక్రీస్తు తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కే ఆనంద్ ఎస్తేర్, రాహుల్ గ్రేస్, సామెల్ శ్రీజ, ప్రియాంక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మాదారం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్346వ వర్ధంతి వేడుకలు



తెలంగాణ కెరటం కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి: - నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని మాధారం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 346 వ వర్ధంతి సందర్భంగావారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శివాజీ విగ్రహ ప్రతిష్ఠ కమిటీ అధక్ష్యులు శ్రీను ఉపాధ్యక్షులు మహేష్ సభ్యులు దివాకర్ గౌడ్. శివ. రాజేందర్. లక్ష్మణ్. కిశోర్. భాస్కర్. నరేష్. శంకర్ తదితర యువకులు పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.

# మొక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి

**మంత్రి తుమ్మలను కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కథలాపూర్ మండల పరిధిలో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ప్రభుత్వ విప్ కథలాపూర్ లో పర్యటించగా, రైతులు మొక్కలకు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్ వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసి, మొక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు.

# బావోజి జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్03 కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ గురు లోకామసంద్ మహారాజ్ (బావోజి జాతర) బ్రహ్మోత్సవంలో మాజీ మంత్రులు హరీష్ రావు,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చిట్టెం రామ్మోహన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజ చేశారు.

# కోరుట్ల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 03 : కోరుట్ల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి ఉన్న 02 సభ్యులను (ఇందులో ఒకరు మహిళ), అల్ప సంఖ్యాక వర్గంకు చెందిన 02 సభ్యులను, (ఇందులో ఒకరు మహిళ) ఎంపిక చేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 04,వ తేదీ నుండి 10,వ తేదీ శుక్రవారం సాయంత్రం 05 గంటల లోపు పూర్తి వివరాలతో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలను మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

